31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 12 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8


### మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కు

## వినియోగించుకున్న "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి,11 :** ఓటు చాలా విలువైనదని మరియు సమాజాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్థానిక 52 డివిజన్‌లోని ఓటింగ్ కేంద్రంలో వారి ఓటు హక్కును వినియోగించిన అనంతరం వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడమే కాకుండా సమాజాభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఓటు చాలా విలువైనదని ప్రధానంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ప్రత్యేకమైన స్థానమున్నదని అని వారు గుర్తు చేశారు.ఓటు ద్వారానే ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలనివారు చెప్పారు.మొట్టమొదటిసారిగా ఓటు వేసే వారు ఆలోచించి సరైన నాయకునికి ఓటు వేసి అభివృద్ధికి చేయూతనివ్వాలని వారు పిలుపునిచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం

- ◆రేవంత్ రెడ్డి సర్కార్‌కు బ్రహ్మరథం
- ◆ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం ఉదయం కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆయన పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం,కరీంనగర్, కార్పొరేషన్లను పూర్తిస్థాయిలో కాంగ్రెస్ కార్పొరేటర్ గెల్చొంది ఆయా రెండు పీఠాలను హస్తగతం చేసుకుంటామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మంథని పెద్దపల్లి అలాగే కరీంనగర్ జిల్లాలోని మొత్తం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది అని అన్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇచ్చిన ఆరుగ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.గతంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓటు వేశారని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ హవా కొనసాగుతోందని పేర్కొన్నారు. అన్ని స్థానాల్లో స్థానాల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని అలాగే మా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలోపేతం అయిందని అన్నారు.ఇచ్చిన వాగ్దానా ల్లో ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.నేడు తెలంగాణలోని ప్రతి ఒక్కరి కళ్ళలో కాంగ్రెస్ పాలనలో ఆనందం వెల్లివిరుస్తోందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు,పేరా పల్లి సర్పంచ్ బొంగుని సదయ్య గౌడ్,గుండారం ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు పిడుగు సది,గరిగంటి కృష్ణ,బొడ్డు రవి,పిడుగు కవిత, రాచకొండ రజిత,మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు,ఆడువాలా చంద్రయ్య తోపాటు నాయకులు పిడుగు శంకర్, మతిన్ ఖాన్ ఇక్బాల్,లల్లు,వడ్లకొండ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిధిలో ప్రశాంతంగా

## ముగిసిన మున్సిపల్ ఎన్నికలు



- ◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 11 :** జిల్లా వ్యాప్తంగా బుధవారం ఐదు మున్సిపాలిటీలలో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివిధ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు.జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు

2లో

## హుజురాబాద్ పై డబ్బుల వర్షం

- ◆ముంచెత్తిన "నోట్ల" ప్రవాహం
- ◆మున్సిపల్ ఎన్నికల మహత్యం
- ◆ఒకే రోజులో కోట్లాది రూపాయల పంపిణీ
- ◆ఒక్కో ఓటరుకు వేలాది రూపాయలు
- ◆81.44 శాతం పోలింగ్



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

మునిసిపల్ ఎన్నికల సందర్భం గా.. హుజురాబాద్ ప్రజలపై డబ్బుల వర్షం కురిసింది.డబ్బు ప్రవాహం ఏరులై పారింది.బుధవారం మున్సిపల్ పోలింగ్ జరిగింది.పట్టణంలో 30 వార్డులు ఉండగా ఒక్కో ఓటర్కు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒక్కొక్కరు రెండు నుండి 6000 రూపాయల వరకు పంపిణీ చేశారు.అలాగే మద్యం బాటిల్లు,గిఫ్టులు,చికెన్,మటన్ పార్సిల్లు కూడా ఇచ్చారు. విచ్చలవిడిగా గతంలో ఎన్నడూ లేనంతగా డబ్బు పంపిణీ జరిగినట్టుగా తెలుస్తోంది.కొందరు అభ్యర్థులు పోలింగ్ స్టేషన్ల వద్ద కూడా డబ్బులు ఇచ్చారు. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ డబ్బున్న అభ్యర్థులనే రంగంలోకి దించాయి. దీనికి తోడు ప్రధాన పార్టీలు అభ్యర్థులకు డబ్బులు ఇచ్చినట్టు తెలుస్తోంది. అధికార పార్టీ ఎక్కువగా అభ్యర్థులకు ఫండింగ్ చేసినట్టు తెలుస్తోంది.అధికార పార్టీ మునిసిపల్ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.పోలింగ్ సరళిపై రాజకీయ పార్టీల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.తమకే ఎక్కువ సీట్లు వస్తాయని కాంగ్రెస్, బి ఆర్ ఎస్

2లో

## జగిత్యాల జిల్లాలో ప్రశాంతం ముగిసిన పోలింగ్

- ◆జిల్లాలో 70.13శాతం పోలింగ్ నమోదు
- ◆ధర్మపురిలో అత్యధికంగా 75.15 శాతం పోలింగ్ నమోదు
- ◆మెట్‌పల్లిలో అత్యల్పంగా 69.21 శాతం పోలింగ్ నమోదు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో బుధవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. కాగా జగిత్యాల జిల్లా కేంద్రంలో 31వ వార్డులో ఉదయం బిఆర్ఎస్-ఎంఐఎం పార్టీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా, పోలీసులు రంగంలోకి దిగి కార్యకర్తలను అక్కడి నుండి పంపేశారు. జిల్లాలో జరిగిన పోలింగ్ సరళిని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్దాదే కాళీచరణ్ సుదామారావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ లు ప్రత్యేక్షంగా పరిశీలించి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక్షంగా పరిశీలించి పోలింగ్ సరళిని పర్యవేక్షించి, పోలింగ్ సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఐదు

2లో

## జగిత్యాల జిల్లాలో ప్రశాంతం ముగిసిన పోలింగ్







**మొదటి పేజీ తరువాయి...**మున్సిపాలిటీల్లో 70.13 శాతం పోలింగ్ నమోదు కాగా, జగిత్యాలలో 69.60 శాతం, ధర్మపురిలో 75.16 శాతం, కోరుట్లలో 69.47 శాతం, మెట్ పల్లిలో 69.21 శాతం, రాయికల్లో 74.96 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్సులను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలకు చేర్చారు.

## జిల్లా పరిధిలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు




**మొదటి పేజీ తరువాయి...**నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.ఆయన వెంట డీఎస్పీ రఘు చందర్,ఇన్స్పెక్టర్లు కరుణాకర్,రవి,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్..

### -ఓటింగ్ సరళి పై.. భిన్నాభిప్రాయాలు

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ మునిసిపల్ పోలింగ్ సరళి పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వస్తుందన్న దానిపై సందిగ్ధత నెలకొంది. అన్ని పార్టీలు ధీమాగా ఉన్న అభ్యర్థుల గుండెల్లో మాత్రం రైళ్లు పరిగెడుతున్నాయి.తమకు ఎన్ని ఓట్లు వచ్చాయన్న దానిపై అభ్యర్థులు లెక్కలేసుకుంటున్నారు.ఓటర్లు ఎటు మొగ్గు చూపారో తెలియక అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు.ఉదయం ఏడుగంటలకు పోలింగ్ ప్రారంభం కాదా ఆయా అభ్యర్థులు




తమకు సంబంధించిన ఓటర్లతో ఓట్లు వేయించినట్లు తెలుస్తోంది.చివరి గంటలో అంటే సాయంత్రం 4నుండి ఐదు గంటల మధ్య10%పోలింగ్ నమోదయింది.ఈ 10శాతంఓట్లు ఎటుపడ్డాయి అన్నది కూడా ఫలితాన్ని నిర్దేశించనుంది. ప్రముఖులు కొన్ని వాటిల్లో పోటీ చేశారు. వారిలోనూ గెలుపు పై ఆందోళన ఉంది. అలాగే కొన్నిచోట్ల వారసులు పోటీ చేశారు.మరికొన్నిచోట్ల ఒక వార్డులోని వారు మరో వార్డులు పోటీ చేశారు. కొన్నిచోట్ల పాత అభ్యర్థులు బరిలో దిగారు. మరి కొన్నిచోట్ల కొత్త అభ్యర్థులు పోటీ చేశారు. వీరందరిలోనూ ఒకవైపు గెలుపు ధీమా కనిపిస్తున్నప్పటికీ.. మరోవైపు మాత్రం ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితాలు వస్తేనే.. అసలు జనం ఎలాంటి తీర్పు ఇచ్చారు అన్నది బయట పడనుంది. కేవలం అతి తక్కువ ఓట్లతోనే ఎవరైనా మెజార్టీ వార్డుల్లో బయటపడతారని తెలుస్తోంది. ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడం సామాన్యునికి అందని ద్రాక్షగా మారాయి. లక్షలాది కోట్ల రూపాయలు నీళ్లల ఖర్చు చేశారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావమే ప్రధానంగా కనిపించిందన్న వాదన బలంగా వినిపిస్తోంది.

# హుజురాబాద్ పై డబ్బుల వర్షం

**మొదటి పేజీ తరువాయి...**

చెప్తుండగా..చైర్మన్ ఎన్నికలు తమ కీలక భూమిక పోషిస్తామని బిజెపి చెప్తోంది.తమకు వైస్ చైర్మన్ లభిస్తుందని ఆపార్టీ నేతలు చెప్తున్నారు. అసలు ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది.అందరూ డబ్బులు ఇవ్వడంతో ఒకే ఇంట్లో మూడు పార్టీలకు ఓట్లు వేశారా?అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ప్రధానంగా పార్టీలను చూడకుండా అభ్యర్థులను బట్టి పోలింగ్ జరిగినట్టు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ తన ప్రభావాన్ని చూపినట్టు ప్రచారం జరుగుతోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలను ఆపార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. తాము బలమైన పోటీ ఇచ్చామని గులాబీ నేతలు చెప్తున్నారు.గతంలో కంటే తాము మెరుగైన పనితీరు కనబరిచామని బిజెపి నేతలు చెప్తున్నారు. గతంలో తమకు ఇక్కడ ఉనికి ఉండేది కాదని..కానీ ఈసారి బలమైన శక్తిగా మారామని కాంగ్రెస్ చెబుతోంది. పార్టీల బలాబలాలు నేతలు లెక్కలు వేసుకుంటున్నారు.ఈనెల 13న జరిగే కౌంటింగ్ తో అభ్యర్థుల జాతకాలు,ఆయా పార్టీలకు వచ్చిన స్థానాలు బయటపడనున్నాయి.

**ప్రశాంతంగా పోలింగ్**

హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల పోరి ప్రశాంతంగా జరిగింది. మొత్తం 29531 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో పురుషులు 14357, మహిళలు 15170, ఇతరులు 4.అయితే బుధవారం జరిగిన పోలింగ్లో 11653 మంది పురుషులు, 12394 మంది మహిళలు, ఇతరుల ముగ్గురు, మొత్తం కలిపి 24050 ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 81.44 శాతం పోలింగ్ జరిగింది. విస్తృత ప్రచారం గల్లీ గల్లీలో జరిగినప్పటికీ పోలింగ్ శాతం అనుకున్నంత మేర జరగలేదు. అలాగే కొంతమంది ఇతర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు పరీక్షల, ఇతర కారణాల వలన రాలేకపోయినట్టు తెలుస్తోంది. పోలింగ్ ముగియడంతో పోలింగ్ స్టేషన్ల నుండి బ్యాలెట్ బాక్సులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. ఓటరు తీర్పు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉంది. శుక్రవారం కౌంటింగ్ జరగనుంది. పోటీ చేసిన అభ్యర్థుల జాతకాలు బయట పడనున్నాయి.పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను

# సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్





### -ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ

### -పోలింగ్ ప్రక్రియపై ఆరా

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని) ఫిబ్రవరి 11 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఎన్టీపీసీ లోనీ ప్రభుత్వ హైస్కూల్, టీటీఎస్,మంచిర్యాల పట్టణంలోని ఆర్బీహెచ్‌వీ, క్రిస్ట్ స్కూల్ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రతాచర్యలు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం కల్పించిన ప్రత్యేక సదుపాయాలను కమిషనర్ పరిశీలించారు.పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా కొనసాగుతోందా అనే అంశంపై కమిషనర్ ప్రత్యక్షంగా ఆరా తీసి, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. అలాగే ఓటర్లతో కూడా మాట్లాడి,ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఎన్నికల శాంతి భద్రతల కోసం పూర్తి స్థాయి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు,ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు,ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో బుధవారం జరిగిన పోలింగ్ తీరును ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్లో జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. వివిధ మున్సిపాలిటీలలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రం లోపల ఓటింగ్ సరళి, పోలింగ్ కేంద్రం బయట ఓటర్ల రద్దీ వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రిపోర్ట్ లను సూచించిన సమయం ప్రకారం ప్రతి రెండు గంటలకు ఒకసారి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా నోడల్ అధికారులు కె. రాజ్ కుమార్, పి. నరేష్, కలెక్టరేట్ ఏవో హకీమ్, ఈ డి ఎం మమత, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్లను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్డాడే కాళీచరణ్ సుదామారావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది హాజరు, మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, త్వరితగతిన పూర్తి అయ్యేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆర్.ఓఅధికారులకు ఆదేశించారు. అంతకుముందు మెట్పల్లి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న సరళి మరియు ఓటర్లకు కల్పించిన సదుపాయలను ప్రత్యక్షంగా పరుశీలించారు. అలాగే పోలింగ్ సిబ్బంది ఓటర్లకు ఓటుహక్కు వినియోగించే తీరును పరిశీలించారు. ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**-సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి మొత్తం పోలింగ్ 77.70 శాతం నమోదు**

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 11 :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ 77.70 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు.

**పోలింగ్ శాతం..**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉండగా, 30, 466 పురుషులు, 33,091 మహిళలు, ఇతరులు 05 మొత్తం 63,562 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.55 పోలింగ్ శాతం నమోదు అయింది. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది. జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి.. అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో అండర్-14 క్రికెట్ టోర్నమెంట్



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో హనుమాన్ యూత్ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడాకారుల ప్రతిభ ను వెలికితీసే లక్ష్యంతో బుధవా రం అండర్ 14 బాలుర క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువ క్రీడాకారులు పెద్ద సంఖ్య లో మైదానానికి తరలివచ్చారు. స్మార్ట్ ఫోన్లు వద్దు మైదానమే ముద్దు అన్న నినాదంతో నేటి యువత గంటల తరబడి స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపోకుండా, శారీరక దృఢత్వం కోసం మైదా నంలో చెమట చిందించాలని పిలుపునిచ్చారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాదని క్రమశిక్షణ, పట్టుదల, గెలుపోట ములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తినిపెంపొందిస్తాయని హనుమాన్ యూత్ సభ్యులు పేర్కొన్నారు. వెల్గటూర్ లో క్రీడా మైదానం లేక క్రీడాకారులు గ్రామ యువత ప్రతిభ ఉన్నా రాణించలేకపోతున్నారని, ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి గ్రామంలో అత్యాధు నిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు







**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు వార్డుల పోలింగ్ కేంద్రాల్లో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్లో భాగంగా పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి తన కుటుంబసభ్యులతో కలసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ పట్టణంలోని పురాణిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ 40వ వార్డులోని పోలింగ్ స్టేషన్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ధర్మపురిలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు






**-75.16 పోలింగ్ శాతం నమోదు**
**-పోలింగ్ సరళిని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 11 :** ధర్మపురి మున్సిపల్ కు జరిగిన ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. 15 వార్డులకు చెందిన ఓటర్లు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ధర్మపురి పట్టణంలో మొత్తం 75.16 పోలింగ్ శాతం నమోదైంది. 4827 మంది పురుషులు, 5721 మంది మహిళలు మొత్తం 10,549 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు పర్యవేక్షించారు. ఎన్నికలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భద్రత కల్పించారు. అన్ని వార్డులలో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్సులను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించారు.

# కేసిరెడ్డి లావణ్య జాక్పాట్ కొట్టనుందా?

**-26వ వార్డులో గులాబీ ప్రభంజనం?**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 11 :** హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలో 26 వ వార్డులో గులాబీ ప్రభంజనం స్పష్టంగా కనిపించింది. ఇక్కడ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి పోటీ చేశారు. ఆమె ఇప్పటికే ఒకసారి నాటి మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్గా, తదనంతరం నగర పంచాయతీ కౌన్సిలర్గా, ఆ తర్వాత మునిసిపాలిటీ కౌన్సిలర్ గా వరుసగా మూడుసార్లు గెలుపొందారు. నాలుగోసారి అదే వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. ఆమెకు స్థానికంగా మంచి పేరు ఉంది. ప్రజలతో మంచి సంబంధాలు ఉండడంతో పాటు.. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశారనే పేరుంది. బుధవారం జరిగిన పోలింగ్ లో పోలింగ్ సరళి పరిశీలిస్తే.. లావణ్య కు 50 శాతంకు పైగా ఓట్లు వచ్చినట్టు తెలుస్తోంది. లావణ్య గెలుపు నల్లేరు మీద నడకే అని పలువురు చెప్తున్నారు. తమకు సహకరించిన ఓటర్లకు నాయకులకు కార్యకర్తలకు వార్డు పెద్దలకు లావణ్య నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఓటింగ్






**-పటిష్ట బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్కు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు**

**చురకలు విలేఖరి,జగిత్యాల, ఫిబ్రవరి, 11 :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.అన్ని పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్స్‌లను పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్కు తరలించినట్లు తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో పోలీసు అధికారులు, సిబ్బందితో 24 గంటల పహారా ఏర్పాటు చేసి మల్టీ-లేయర్ భద్రతా వ్యవస్థ అమలు చేస్తున్నామని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతోందని అన్నారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా ముగియడంలో ప్రజలు, ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఎస్పీ ప్రశంసించారు. ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ ముగియడంలో కృషి చేసిన పోలీస్ సిబ్బందికి మరియు అధికారులకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రజలు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



## మంత్రి అడ్లూరికి ఆహ్వానం



**చురకలు విలేకరి,వెల్గటూర్ ఫిబ్రవరి 11 :** వెల్గటూర్ మండల కేంద్రంలోని అమరేశ్వర ఆలయంలో ఈ నెల 15 న జరిగే మహా శివరాత్రి వేడుకల కు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బుధవారం ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ ఆధ్వర్యంలో ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు,మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, పెద్దూరి భరత్,బండారి నరేష్,నక్క సురేష్, గంట్యాల రాజేందర్,గాడిపెల్లి మహేష్,గాడిపెల్లి లక్ష్మి నారాయణ,నక్క వెంకటేష్, ధ్యావన పెల్లి రాజయ్య,గాడిపెల్లి మహేష్,వేముల ఉదయ్,పోతు చిలుకలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాలు 'గోటితో'...



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శివాలయంలో కోటి తలంబ్రాలు గోటితో బుధవారం మహిళలు ప్రారంభించారు.భద్రాచలంలో శ్రీరామనవమి తలంబ్రాల్లో భాగంగా శ్రీ భక్త రామదాసు భక్తమండలి భూపాలపల్లి జిల్లా చల్పూర్ గ్రామం నుండి కమాన్ పూర్ కు వరి ధాన్యాన్ని చిన్న పాకెట్లలో తీసుకువచ్చారు. దీంతో మండల కేంద్రంలోని శివాలయంలో ఆయా వడ్ల గింజలను గోటితో తీస్తూ కోటి తలంబ్రాలుగా మార్చేందుకు రామ నామాన్ని జపిస్తూ మహిళలు వడ్ల ను గోటితో బియ్యాన్ని తీశారు. ఆయా బియ్యాన్ని భద్రాచలంలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో తలంబ్రాలుగా వాడతారు. దీంతో కోటి తలంబ్రాలు గోటితో కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మల్లీశ్వరి, లావణ్య, మట్ట శారద,విజయ,కోలేటి కవిత, సునీత, జ్యోతి,రమ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుదారులపై మంత్రి శ్రీధర్ బాబుకు ఫిర్యాదు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** ఇటీవలే సర్పంచ్ ఎన్నికల్లో తమను వెన్నుపోటు పొడిచారని గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్, మరియు మాజీ సర్పంచ్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేశారు.కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటూ నే మరొక పార్టీకి మద్దతు పలికి పరోక్షంగా తమ ఓటమికి నాయకులయ్యారని శంకర్ మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఈ వెన్నుపోటు దారులతోనే తాను ఓడిపోయానని అటువంటి వారిని కాంగ్రెస్ పార్టీలో ఉంచకూడదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.మీరు గ్రామాల్లోకి వచ్చినప్పుడు ముందు వరుసలో ఉంటారు ఎన్నికల సమయంలో వెన్నుపోటు పొడవడం ఖాయంగా మారిందని శ్రీధర్ బాబుకు తెలపడంతో వారిపై తాను చర్య తీసుకుంటానని దీనిపై విచారణ జరుపుతానని మంత్రి శంకర్‌కు తెలియజేశారు.

# బాలున్ని చితక బాదిన అంగన్వాడీ టీచర్

**-తమ కుమారున్ని కొట్టి గాయపరిచిన అంగన్వాడీ టీచర్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సల్వాజీ రాణి తమ కుమారున్ని కొట్టి గాయపరిచిన అంగన్వాడీ టీచర్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని వెంకట్పూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి విజయ్ కుమార్ లక్ష్మిలు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి ప్రతిరోజు లాగా మంగళవారం ఉదయం తమ కుమారుడు విద్వాస్ (4)ను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువెళ్లి కూర్చోబెట్టి ఇంటికి వచ్చానని ఒంటి గంట ప్రాంతంలో అంగన్వాడి టీచర్ రాణి మీ కుమారునికి జ్వరం వచ్చిందని ఫోన్ చేసి చెప్పగా తాను వెంటనే అంగన్వాడి కేంద్రానికి వెళ్లి చూడగా తణ కొడుకు వెక్కి వెక్కి ఏడుస్తూ కుడి కన్ను కమిలిపోయి ఉబ్బి రక్తం గడ్డ కట్టిన గాయముందని వీపుపై చేతులపై చితికబాధిన వాతలున్నాయని ఏమయిందని ఎవరు కొట్టినారని టీచర్‌ను అడుగుతే పిల్లలే కొట్టుకున్నారని పొంతనలేని సమాధానం చెబుతుందని వారు ఆరోపించారు, ఆంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కేవలం ముగ్గురు పిల్లలే హాజరయ్యారని బాలుని తల్లిదండ్రులు విజయ్‌కుమార్ లక్ష్మిలు విలేకరులకు రోదిస్తూ తెలిపారు. ఈ విషయంపైఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశామని ఐసిడిఎస్ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని అంగన్వాడి టీచర్‌పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారు కోరారు, విచారణ జరిపి చర్యలు సిడిపివో ఉమా రాణి బాలున్ని చితిక బాదినట్లు అంగన్వాడి టీచర్‌పై వచ్చిన ఆరోపణలనలపై విచారణ జరిపి చర్యలు చేపడుతామని సిడిపివో ఉమారాణి చెప్పారు.అంగన్వాడి టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన సిడిపివో వెంకటాపురం గ్రామంలోని అంగన్వాడి భవనానికి అంగన్వాడీ కేంద్రం అనే బోర్డు లేకపోవడంపై వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ రాణి పై సిడిపివో ఉమారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు, వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న అంగన్వాడి సూపర్వైజర్‌ను ఆమే ఆదేశించారు.



# సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పై మహిళలకు అవగాహన

**-జండుబాంబ్, షాంపూ, సర్ఫ్, ఫినాయిల్, వాస్లిన్, సోప్ ఆయిల్ తయారీ విధానంపై అవగాహన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బంద లింగంపల్లి గ్రామంలో ది రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పై అవగాహన కల్పించారు.జండుబాం,షాంపూ, సర్ఫ్, ఫినాయిల్, సోప్ ఆయిల్, వాజిలిన్ తయారీ విధానాన్ని మహిళలకు అవగాహన కల్పిస్తూ నేర్పించారు. మహిళలు స్వయంగా ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు అని తెలియ జేశారు.మహిళలు స్వయంగా ప్రతిరోజు వాడుకునే వాటిని తయారు చేసుకుని స్వయం ఉపాధి పొందవచ్చునని మహిళలకు అవగాహన కల్పించారు. సేవ భారత్ కోఆర్డినేటర్ రాజచంద్ర పాల్గొని అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో రాజేష్ ఫౌండేషన్ చైర్మన్ కుమ్మరి రాజేష్, పాటు ఆర్గనైజర్లు కుమ్మరి పవిత్ర, బత్తుల శార, కులేరి మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాగరణ ఉత్సవం ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :**ఛత్రపతిశివాజీ యువసేన ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మహాశివరాత్రి జాగరణ ఉత్సవం ఈ సంవత్సరం కూడా నిర్వహించడానికి అలాగే ముఖ్య అతిథులను ఆహ్వానించడానికి ఆహ్వాన పత్రికను కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ చేతుల మీదుగా చత్రపతి శివాజీ యువసేన సభ్యులు ఆవిష్కరించారు.మొదటి ఆహ్వానాన్నిను సర్పంచ్ గారికి అందజేశారు.ఈ సందర్భంగా యువసేన అధ్యక్షులు మల్యాల శేఖర్ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరంలాగే ఈసారికూడా ఘనంగా నిర్వహించనున్నట్లు,వివిధ కళాకారులు ,దేశభక్తి దేవా భక్తి నృత్యప్రదర్శనలు ఇతర కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు.యొక్క కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన వ్యవ స్థాపకులు జంగపల్లి శ్రీనివాస్, కమాన్ పూర్ ఉప సర్పంచ్ రఫీక్, సిద్దిపల్లె ఉప సర్పంచ్ కొత్తపల్లి సతీష్,వార్డుసభ్యులు మెరుగు కుమార్,లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, మురళి మనోహర్ రావు,బీజేపీ నాయ కులు జంగపెల్లి అజయ్,యువసేన నాయ కులు జంగపెల్లి సతీష్, కొమ్ము శ్రీనివాస్, మొర ప్రశాంత్, జంగాపెల్లి చిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు.కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, నెహ్రూనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఇందిరానగర్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని, హెల్ప్ డెస్క్,మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు.పరిశీలనలోఆర్డీఓ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.



## రామగుండం కార్పొరేషన్ "హస్త" గతం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ హస్తగతం ఖాయమని రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ కాలనీ ఎన్నికల ఇన్చార్జి కన్నాల మాజీ సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు.కమాన్ పూర్ మండల కేంద్రంలో ఆయన కమాన్ పూర్ సింగల్ విండో మాజీ చైర్మన తినకండి భాస్కర్ రావుతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని 60వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ సీప్ చేస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్నారని పేర్కొన్నారు. ఎనిమిదవ కాలనీలోని ఎనిమిది వార్డుల్లో 8 కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని స్పష్టం చేశారు.గత సర్కార్ హయాంలో మున్సిపాలిటీలు అభివృద్ధి నోచుకోలేదని దీంతో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను కార్పొరేటర్ గా కౌన్సిలర్లుగా గెలిపిస్తున్నారని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తోందని దీంతో మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు మేయర్ వైస్ చైర్మన్ అవుతుందని అన్నారు.

## అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** గుండారం గ్రామ పంచాయతీలో ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను రాష్ట్రఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు బుధవారం అభినందించారు.ఆయన గుండారం గ్రామానికి వచ్చిన సందర్భంగా ఇటీవల ఎన్నికల్లో ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్,బొడ్డు రవి, రాచకొండ రజిత భీమరాజు,పిడుగు కవిత సదయ్య, వడ్లకొండ వసంత శంకర్, ఎల్ఐసి సదయ్య,మరియు గరిగంటి కృష్ణ లను అభినందించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి వార్డు సభ్యుడు ఉపసర్పంచ్ కృషి చేయాలని సూచించారు.రానున్న ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్,మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు,ఆడవాళ్ళ చంద్రయ్య,ముకుంద శ్రవణ్, ముధం కొమురయ్య,తదితరులు ఉన్నారు.

## వెబ్ కాస్టింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్‌ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కొనసాగుతుండగా,ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు.సెంటర్‌లోని సిబ్బందికి సూచనలు చేశారు.పరిశీలనలోఈడీఎం శ్రీనివాస్,కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హక్కుల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడుదాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి) ఫిబ్రవరి 12 :** సింగరేణి కార్మికుల యూనియన్లు ఐకమత్యంగా పోరాడి డిమాండ్ సాధించుకుందామని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.ఓసిపి -1లో ఉదయం 7:00 గంటలకు ఎస్& డి సెక్షన్ లో మరియు 9:00 గంటలకు బేస్ వర్క్ షాప్ లో జేఏసీ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ ఎనగందుల సదానందం అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి తరపున వెంకటరాజం ,పిన్నింటి రామిరెడ్డి, మహమ్మద్ అత్తరుద్దీన్ , కాంతాల కిషన్ రెడ్డి , ఏఐటియుసి తరపున డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవీ రావు, జూపాక రామచందర్, డి .తిరుపతిరావు నక్క రమేష్, మరియు సిఐటియు తరపున కొమురయ్య, ఈ. కుమార్, ప్రవీణ్ కుమార్, వేగోళపు శ్రీను, టీబీజీకేఎస్ నుండి పిట్ సెక్రటరీ పూర్ణాకర్ ,జిటుకు శ్రీను శ్రీకాంత్ రావు, చుక్కల కుమార్ పాల్గొన్నారు.ఐఎన్టియుసి నుండి సదానందం మాట్లాడుతూ మన హక్కుల రక్షణ కోసం, మన ఉనికి కోసం మనం చేస్తున్న పోరాటం కావున దీనికోసం ప్రతి ఒక్క కార్మికుడు స్వచ్ఛందంగా గురువారం విధులను బహిష్కరించవలసినదిగా కార్మికులను కోరడం జరిగింది. కాంగ్రెస్ పాలనలో ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ వందల సంఖ్యలో పరిశ్రమలను స్థాపించి వాటిని జాతికి అంకితం చేసి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ స్థాపించిన ప్రభుత్వ సంస్థల అన్నింటిని ప్రైవేటుపరం చేస్తూ కార్మికులపై వారి హక్కులపై ఉక్కు పాదంమోపుతు పెట్టుబడిదారీ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటుంది కావున కార్మిక సోదరులందరూ ఒకతాటిపైకి వచ్చి సమ్మె సెగను ఢిల్లీకి తాకేలా చూపించాలని తెలియజేయడం జరిగింది.ఏఐటీయూసీ నుండి వైవి రావు మాట్లాడుతూ కార్మికునికి రక్షణ కవచాలైనటువంటి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ 43 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా విభజించడం వలన కార్మికులు బట్టలు విప్పి నడిరోడ్డులో నిలబెట్టడం లాంటిదే అని చెప్పడం జరిగింది.సిఐటియు కొమురయ్య మాట్లాడుతూ మనం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని అలాగే సింగరేణి సిరిల్ల తల్లి ఒడిలో ఉన్నటువంటి బొగ్గు గనులను సింగరేణికి అప్పగించకుండా సంస్థను నిర్వీర్యం చేయడానికి పూనుకున్నదని కావున కార్మికులందరూ కేంద్రంలోని మొదటి ప్రభుత్వానికి చెంపపెట్టుల ఈ సమ్మె సెగతాగాలని కోరడం జరిగింది.టీబీజీకేఎస్ పూర్ణాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే ఆ సంస్థలో పనిచేసే ఉద్యోగికి ఉద్యోగ భద్రత వేతన భద్రత కలిగి ఉంటామని అదే ప్రైవేటు సెక్టార్ లోకి వెళితే ఉద్యోగ భద్రత ఉండదు మరియు వేతన భద్రత ఉండదు. వ్యక్తి చాకిరీతో చాలీచాలని జీతాలతో బతకాల్సి ఉంటుందని కావున విజ్ఞులైన కార్మిక సోదరులందరూ రేపు తలపెట్టిన సమ్మెలో పాల్గొని విధంగా విజయవంతం చేయగలరని కోరడం జరిగింది.

# ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికలు

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :** జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రశాంతంగా, కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటిల పరిధిలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ మహేష్ బి. గితే సందర్శించి,అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి ఎస్పీ గారు భద్రత పరమైన పలు సూచనలు చేశారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచనలు చేశారు.

# ప్రశాంత వాతావరణంలో కొనసాగిన పోలింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 11 :** పెద్దపల్లి జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతా వరణంలో కొనసాగుతోందని పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి తెలిపారు. మంథని,రామగిరి,గోదావరిఖని టూ టౌన్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పోలింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు డీసీపీ వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భం గా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు,పోలింగ్ సిబ్బంది విధులు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై డీసీపీ అధికారులతో సమీక్షించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీసీపీ పిలుపునిచ్చారు.ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు .పోలింగ్,బ్యాలెట్ బాక్స్ స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,భద్రతా చర్యలు కొనసాగు తాయని, శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని డీసీపీ స్పష్టం చేశారు.డీసీపీ వెంట గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్స్ సిఐ నక్క ప్రసాదరావు ఎస్ఐలు ఉన్నారు.

## బాలున్ని కొట్టిన అంగన్వాడి టీచర్

**-కేసు నమోదు**

**-ఎస్సై రాహుల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కొంపల్లి లక్ష్మి,భర్త విజయ్‌కుమార్ తమ కుమారుడు కొంపెల్లి విధ్వాన్ష్,వయస్సు 03సం.ను అంగన్వాడి టీచర్ రాణి అకారణంగా కొట్టిందని ఫిర్యాదు చేయగా ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో మురికికాలువను జెసిబితో శుభ్రం చేయించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కెసిఆర్ నగర్‌లోని ఇండ్లలో ప్రధాన మురికి కాలువలో చాలాకాలంగా దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసయ్య దృష్టికి తెచ్చారు.వెంటనే స్పందించిన సర్పంచ్ నరసయ్య జెసిపి సహాయంతో మూసుకుపోయిన పెద్ద మురికి కాలువను చిన్న మోరీలను శుభ్రం చేయించారు.దీంతో దుర్గంధం తొలగిపోయిందని 2BHk కాలనీవాసులు సర్పంచ్ ఎలగందుల నరసింహులుకు ఉపసర్పంచ్ పందారపు బాల్రెడ్డికి పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాపన్న గౌడ్ విగ్రహానికి స్థలం కేటాయించండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శికి న గౌడ కులస్తులు వినతిపత్రం బుధవారం అందజేశారు.మొట్టమొదటి బహుజన వీరుడు,బహుజన చక్రవర్తి,బహుజన నాయకుడిగా చరిత్రలో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రతిష్ఠించేందుకు స్థలం కేటాయించాలని బుధవారం కమాన్‌పూర్ గౌడ కుల సంఘం అధ్యక్షులు నగునూరి నర్సయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,కు వినతి చేశారు.అప్పటి తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడించిన మొఘల్ పాలకుల ఆరాచకాలను,భూస్వాముల వారం గుత్తాధిపత్యాన్ని ధైర్యంగా ఎదిరించి ఏకంగా గోల్కొండ కోటను ఏలిన ధీరుడిగా పాపన్న గౌడ్ చరిత్రకెక్కారు.భావితరాలకు ఆయన గొప్పతనం,స్వాభిమాన పోరాట స్ఫూర్తి చేరవేయాలన్నదే ఈ విగ్రహ ప్రతిష్ఠ ప్రధాన ఉద్దేశమని గ్రామస్తులు పేర్కొన్నారు.కమాన్‌పూర్ మండల కేంద్రంలో అనువైన స్థలాన్ని కేటాయించి విగ్రహ స్థాపనకు సహకరించాలని వారు కోరుతున్నారు.ఈ డిమాండ్‌కు స్థానికుల మద్దతు పెరుగుతోంది.ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం ఉపాధ్యక్షులు పొన్నం చిన్నవెంకన్న గౌడ్,గౌడ కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపాలిటీలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**-అత్యధిక ఆరో వార్డులో 87.93శాతం... అత్యల్ప 13వ వార్డులో 64.83శాతం నమోదైన ఓటింగ్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఫిబ్రవరి 11 :** మంథని మున్సిపాలిటీ ఎన్నికల్లో 13 వార్డులలో ఏకంగా 76.76 శాతం పోలింగ్ జరిగింది. ఉదయం నుంచి ఓటర్లు క్యూ లైన్ లో బారులు తీరారు. మధ్యాహ్నం వరకు ఏర్పాటుచేసిన అన్ని పోలింగ్ కేంద్రాలలో జోరుగా పోలింగ్ జరిగింది. మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను మంథని ఆర్డీవో సురేష్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలు వార్డుల్లో చెదురు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ మొత్తం ప్రశాంతంగా ముగిసింది.మంథని జూనియర్ కాలేజీలో పోలింగ్ కేంద్రం లో అభ్యర్థి,ఏజెంట్ కాకుండా ఇతరులు మొబైల్ పట్టుకొని తిరగడంపట్ల అభ్యర్థులు సింగారపు కిష్టయ్య, రాజు గౌడ్ లు అభ్యంతరం వ్యక్తం చేయగా, ఆ సదరు వ్యక్తిని అధికారులు కేంద్రం నుండి బయటికి పంపారు. మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డుల్లో అత్యధిక ఆరో వార్డులో 87.93 శాతం...అత్యల్ప 13వ వార్డులో 64.83 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. మంథని పట్టణంలోని 13వార్డుల్లో 14,402మంది ఓటర్ల గాను 11056 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తంగా 76.76 శాతం ఓటింగ్ నమోదు కావడం జరిగింది.పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి,గోదావరిఖని ఏసిపి రమేష్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.మొత్తానికి పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉత్కంఠగా సాగిన మంథని మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకున్నది ఎవరో తెలియాలంటే శుక్రవారం వరకు వేచి చూడాలి.13 వార్డులో అభ్యర్థులు ఎవరి గెలుపు పై వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరి ప్రజలు ఎవరికి పట్టం కట్టేనో తెలియాల్సింది.



# జగిత్యాల జిల్లా సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**-ఉపాధ్యాయ ఐక్యతకు మరో బలమైన అడుగు**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 11 :** తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం జగిత్యాల జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.జిల్లా అధ్యక్షుడిగా జోగ రవి,ప్రధాన కార్యదర్శిగా దాసరి రామస్వామి ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సాంఘిక శాస్త్ర బోధనలో నాణ్యత పెంపు లక్ష్యంగా నూతన కమిటీ ముందుకు సాగనుంది. ఇంత కాలం జిల్లా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి మహిపాల్ సేవలను గుర్తించిన ఫోరం,వారిని రాష్ట్ర కార్యదర్శులుగా పదోన్నతి కల్పించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లా స్థాయిలో ఫోరాన్ని బలోపేతం చేయడంలో సహకరించిన ప్రతి ఉపాధ్యాయుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జోగ రవి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన ఉపాధ్యాయ లోకానికి ధన్యవాదాలు తెలిపారు.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం,బోధనా నైపుణ్యాల అభివృద్ధి, సబ్జెక్టు పరంగా శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొని, నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గానికి అలాగే రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఉపాధ్యాయ ఐక్యతతో ఫోరం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# రామగుండం కార్పొరేషన్‌లో ప్రశాంతంగా పోలింగ్

**-ఊపిరి పీల్చుకున్న అధికారులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని )ఫిబ్రవరి 11 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి.60 డివిజన్లకు గాను 59 డివిజనులకు ఎన్నికలు నిర్వహించారు. 272 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అల్లరులకు అవకాశం లేకుండా పోలింగ్ కొనసాగింది.రామగుండంలో మొత్తంగా 179624 ఓట్లు ఉండగా సాయంత్రం సుమారుగా 4గంటల సమయం వరకు 101470 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వియోగించుకున్నారు.దీంతో 4 గంటల సమయం వరకు 56.49శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా చాలామంది యువత తమ ఓటు హక్కును వియోగించుకున్నారు. అదే విధంగా వృద్ధులు చాలామంది ఓటు వేయడానికి అసక్తి చూపారు.ఇది ఇలా ఉండగా కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో చాలామంది ట్రాన్స్ జెండర్స్ తమకు మొదటి సారి ఓటు హక్కు రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, డీసీపీ భూక్య రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సిఐ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణ చేశారు.30వ డివిజన్ లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. అలాగే గుడ్ మార్నింగ్ స్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,గాయిత్రి స్కూల్‌లో ఆర్టీసీ మాజీచైర్మన్ సోమారపు సత్యనారాయణ ఓటు హక్కును వియోగించుకున్నారు.ఓటును పొందేందుకు అభ్యర్థులు అనేక కుయుక్తులు చేపట్టినట్లు తెలుస్తోంది.



# వృద్ధ ఓటర్లతో మాట్లాడిన పోలీస్ అధికారులు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ గోదావరిఖని ఫిబ్రవరి 11 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరుగుతున్న ఎన్నికల్లో వృద్ధ ఓటర్ లతో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ మాట్లాడారు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ బాలుర హైస్కూల్, గురుకుల హైస్కూల్ మంథని, పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన వృద్దురాల్లతో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి,గోదావరిఖని ఏసీపీ మడత.రమేష్ వృద్దురాల్లని ఆప్యాయంగా పలకరించి ఓటు వేసావా,పోలింగ్ కేంద్రలోకి వెళ్ళడానికి పోలీస్‌వారు సహాయం చేశారా.ఆరోగ్య పరిస్థితి బాగుందా అని మానవత్వంతో అడిగి తెలుసుకొన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు సహాయంగా ఉంటారని,ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని డీసీపీ రామ్ రెడ్డి సూచించారు.

# ప్రజలతో మమేకమై ఓటర్లకు సహాయం

**-పోలింగ్ కేంద్రాలలో పోలీసుల మానవీయత ప్రశంసనీయం**






**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించిన పోలీసుల మానవీయత ప్రశంసనీయంగా నిలిచింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, మహిళలు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు పోలీసులు సహాయం అందించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతతో పాటు ఓటర్లకు అవసరమైన మార్గనిర్దేశం,భరోసా కల్పిస్తూ చేయూతనందించి వారు సురక్షితంగా ఓటు వినియోగించకునేందుకు పూర్తి సహకారం అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమయ్యారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది.ప్రజలు స్వేచ్ఛగా,నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానవత్వం ప్రదర్శించారు.



# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పెంపుదలకు నిత్యం కృషి చేస్తా

**-ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ కొరకు నిత్యం పోరాటం చేయడంతోనే సవరణకు కీలక ముందడుగు వేయడం జరిగిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పెంపుదల కోసం నిరంతరం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి కీలక స్పందనవచ్చింది. యాక్చురియల్ రిపోర్ట్ ఆధారంగా సింగరేణి పెన్షన్ సవరణ చేపట్టేందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ ముందడుగు వేసింది.ఈ అంశంపై ఎంపీ వంశీకృష్ణ జనవరి 6న కేంద్ర బొగ్గు గనుల శాఖకులేఖ రాసి,పెన్షన్ పెంపు,యాక్చురియల్ రీఅసెస్మెంట్ నిర్వహించాలని కోరారు. ఈ లేఖకు తాజాగా స్పందించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ అండర్ సెక్రటరీ రూపిందర్ బ్రార్, గతేడాది డిసెంబర్ 22న సీఎంపీఎఫ్ఓ ట్రస్టీల సమావేశం నిర్వహించామని లేఖలో వెల్లడించారు. ఆ సమావేశంలో పెన్షన్ నిధి మూల్యాంకనంతో పాటు యాక్చురీ ని నియమించాలనే నిర్ణయం తీసుకు న్నట్లు తెలిపారు.ఈ యాక్చురీ పెన్షన్ పెంపు, నిధుల స్థితి, ఇతర కీలక అంశాలను సమగ్రంగా పరిశీలించి నివేదిక అందించనుంది.ఆ యాక్చురీ రిపోర్ట్ ఆధారంగా సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ సవరణ చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతుసింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను రూ.10వేల వరకు పెంచాలని శక్తివంచన లేకుండా పోరాడుతున్నాను. గతేడాది పార్లమెంట్ లో పలుమార్లు ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాను. అలాగే పెన్షన్ పెంపుపై కేంద్ర బొగ్గు గనుల శాఖకు లేఖలు రాశాను. నా లేఖపై స్పందించిన కేంద్రం యాక్చురీని నియమించినట్లు వెల్లడించడం శుభపరిణామం.యాక్చురీ రిపోర్ట్ ఆధారంగా పెన్షన్ పెరగనుంది.సింగరేణి రిటైర్డ్ కార్మికులకు మరోసారి మాట ఇస్తున్నా మీ పెన్షన్ పెరిగే వరకు నా పోరాటం ఆగదు. ఈ విషయంలో మీకు పూర్తి భరోసా ఇస్తున్నా."అని స్పష్టం చేశారు.

# జిల్లాలో 5 మున్సిపాలిటీలలో ప్రశాంతంగా పోలింగ్

**-జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**-ధర్మపురి, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పరిశీలన**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని 5 మున్సిపాలిటీలలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను బుధవారం సందర్శించి ఏర్పాటు చేసిన సదుపాయాలు,పోలింగ్ సామగ్రి వినియోగం,బ్యాలెట్ యూనిట్లు మరియు కంట్రోల్ యూనిట్ల పనితీరును సమీక్షించారు.పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న తీరు గురించి వివరాలు తెలుసుకుని,ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు సక్రమంగా నిర్వహించాలని,వృద్ధులు,దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులతో చర్చించి,ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.ఓటర్ల గుర్తింపు ధృవీకరణ ప్రక్రియ,సీసీ కెమెరాల పర్యవేక్షణ,వెబ్ క్యాస్టింగ్ వంటి ఏర్పాట్ల పై కూడా ఆరా తీశారు.ఏవైనా సమస్యలు తలెత్తిన పక్షంలో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో పోలింగ్ సజావుగా కొనసాగిందని తెలిపారు. ఈ పరిశీలనలో స్పెషల్‌ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోస్టర్ ఆవిష్కరించిన ఆర్ఎస్ నంద

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 11 :**

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు తలపెట్టిన చదువుకో తెలంగాణలో భాగంగా జమ్మికుంటలో బుధవారం ప్రముఖ సినీ నటుడు యూట్యూబ్ స్టార్ నవ్వుల రారాజు ఆర్ఎస్ నంద పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ఉత్తమ మార్కులు సంపాదించిన పదో తరగతి విద్యార్థులకు ఎటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ వారికి ధన్యవాదాలు అని అన్నారు. ఈ సందర్భంగా డివిజనల్ రీజినల్ మేనేజర్ వెంకట్ రాజాం మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహిస్తే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర టాపర్ కి 500000 రాష్ట్ర సెకండ్ టాపర్ కి మూడు లక్షలు ప్రతి జిల్లా టాపర్ కి రెండు లక్షలు ప్రతి నియోజకవర్గ టాపర్ కి లక్ష రూపాయలు అలాగే మండల సాయి విద్యార్థులకు సైతం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ బాలసాని సతీష్, డి వో లు కోడూరి వేణుగోపాల్ గట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# కల్వర్టులకు మరమ్మతులు చేయండి



**-రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 11 :** శిథిలావస్థలో ఉన్న ఎస్సారెస్పీ కల్వర్టులకు మరమ్మతులు చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలో గల రాజాపూర్ గ్రామంలోకి వెళ్లే రహదారిలో గల ఎస్సారెస్పీ కాలువపై గల కల్వర్టు పూర్తిగా చెడిపోయి ప్రమాదకరంగా మారింది.ఇటీవల కెనాల్‌లో పడి పలువురికి గాయాల పాలయ్యారు.ఈ విషయాన్ని గుండారం ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కెనాల్ వద్దకు వెళ్లి పరిశీలించారు.దీంతో ఇరిగేషన్ ఈ ఈ బలరామయ్యకు అప్పటికప్పుడే ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి దీనికి అయ్యే ఖర్చు అంచనాలు వేసి వివరాలను వెంటనే పంపించాలని ఫోన్ ద్వారా సూచించారు.అలాగే రాజాపూర్ వద్ద మరియు గుండారం రిజర్వాయర్ వెళ్లే దారిలో శ్రీ సమ్మక్క సారమ్మ గద్దెల వద్ద గల కెనాల్పై గల కల్వర్టు దీంతోపాటు రాజేంద్రనగర్ ఐకెపి సెంటర్ వద్ కెనాల్ పైన కల్వర్టు పూర్తిగా చెడిపోయి ప్రమాదకరంగా మారిందని వీటికి వెంటనే ఇస్టిమేట్ చేసి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణగౌడ్,మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, గుండారం మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు,అడబాల చంద్రయ్య,కాంగ్రెస్ నాయకులు గడప కృష్ణమూర్తి,పిడుగు శంకర్,ఎల్ఐసి సదయ్య,వడ్లకొండ శంకర్,ఆకుల రాజయ్య,సయ్యద్ ఇగ్మాల్,నగునూరి నరసయ్యగౌడ్, తోపాటు పలువురు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం...



**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 11 :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలో జ్యోతి నగర్ టిటిఎస్ జడ్.పి.హెచ్.ఎస్,పిటిఎస్ ఎన్టిపిసి ఎస్.టి క్లెయిర్స్,గౌతమ్‌నగర్‌లోని ప్రగతి పాఠశాల,రాంనగర్‌లోని హోట్ హై స్కూల్,అమరావతి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల వరకు లక్షా 01 వేయి 470 మంది (56.49) శాతం తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు.ఉదయం 9 గంటల వరకు 9.5%, 11 గంటలకు 24.31%, 1 గంట వరకు 42.12% పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు.పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను పటిష్ఠ భద్రతతో స్ట్రాంగ్ రూం కు తరలించే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.